క్లుప్తంగా

ఛాయా సోమేశ్వరాలయానికి నేడు ఉచిత బస్సు సర్వీసు

రామగిరి(నల్లగొండ): మహాశివరాత్రి సందర్భంగా పానగల్లులో గల శ్రీ ఛాయా సోమేశ్వరాలయంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ట్రస్మా ఆధ్వర్యంలో ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. గురువారం న్యూస్ స్కూల్ ఆవరణలో ట్రస్మా జిల్లా సెక్రటరీ జి.వి.రావు ఉచిత బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు, మహిళలు ఛాయా సోమేశ్వరాలయం దర్శించుకునేందుకు ఈ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ట్రస్మా జిల్లా కార్యదర్శి జి.వి.రావు, ఎండీ. అజీజ్, భిక్షం, రవి, పర్వత రెడ్డి, మనోహర్, లక్ష్మణ్, పద్మ, స్పందన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంఈఓ అరుంధతి

నల్లగొండ: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని ఎంఈఓ కత్తుల అరుంధతి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని డాన్ స్కూల్‌లో జరిగిన వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీజు జోసెఫ్, సీడబ్ల్యూసీ చైర్మన్ చింతకృష్ణ, జార్జ్ థామస్, లైజు థామస్, నాగేశ్వర్‌రావు, ధనీష్ కుర్జాన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండటౌన్: సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 2024 సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి డి. ప్రశాంత్‌కుమార్, ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన ఎండీ.సయ్యద్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సయ్యద్‌కు ఆ సంఘం జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎరగాని నాగన్న నియామక పత్రం అందజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కేతేపల్లి: మండలంలోని కొత్తపేట గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం సివిల్ సప్లై అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పలు గ్రామాల్లో పీడీఎస్ బియ్యం దందా జోరుగా జరుగుందనే పక్కా సమాచారంతో నకిరేకల్ సివిల్ సప్లై డీటీ జ్యోతి పోలీసులతో కలిసి గురువారం పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. కొత్తపేట గ్రామంలో గుండ్లపల్లి శ్రీను అనే వ్యక్తి లబ్ధిదారుల నుంచి సేకరించి నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు.

ఆస్తి నష్టం చేసిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష

రామగిరి(నల్లగొండ): ఆస్తి నష్టం కలిగించిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి కె. శ్రీవాణి గురువారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నల్లగొండ పట్టణంలోని అన్సారీ కాలనీకి చెందిన శ్యామల శ్రీనివాస్ ఇంటిని ఆనుకుని సోమ నేతాజీ, సోమ మహేష్ 2015 డిసెంబర్‌లో ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. సెల్లార్ నిర్మాణానికి పిల్లర్ గుంతను తీయడం వల్ల శ్రీనివాస్ ఇంటి గోడ, స్లాబ్‌కు నష్టం వాటిల్లింది. ఇదే విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పనులు ఆపకపోవడంతో శ్రీనివాస్ 2016 ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సోమ నేతాజీ, మహేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. మాధురి వాదనలతో ఏకీభవించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు జడ్జి కె. శ్రీవాణి 448, 427 సెక్షన్ల కింద ఇద్దరికి రూ.వెయ్యి చొప్పున లేదా 10 రోజుల శిక్ష, రూ.5500 లేదా నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

స్త్రీ పురుషులు సమానం

నల్లగొండ టౌన్: సమాజంలో స్త్రీ పురుషులు సమానమని వారి మధ్య వివక్ష చూపకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అనిమళ్ల కొండల్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టబోయే బిడ్డ ఆడబిడ్డ అని తెలియగానే కొన్ని కుటుంబాలు గర్భస్రావానికి సిద్ధపడుతున్నారని, గర్భస్రావం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు స్వరూపరాణి, డాక్టర్ సుచరిత, డాక్టర్ దామెర యాదయ్య, డాక్టర్ అరుంధతి, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు శక్తివంతంగా ఉండాలి



నకిరేకల్ : ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



ఎన్జీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీనటి గీతాభాస్కర్



మాట్లాడుతున్న ఎస్పీ చందనా దీప్తి

నకిరేకల్: ఒక కుటుంబం ముందుకు సాగాలంటే మహిళల పాత్ర కీలకమని, వారు ఆరోగ్యంగా శక్తిమంతంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా స్త్రీ ప్రసూతి వైద్యనిపుణుల సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని డాక్టర్స్ కాలనీలో గల శ్రీనివాసా నర్సింగ్ హోంలో మహిళలకు, విద్యార్థినులకు ఉచిత వైద్యశిబిరం, రాయితీపై క్యాన్సర్ నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాపోలు మంజులు మహిళలు, బాలికల ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై వివరించారు. మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ యూనిట్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్, కట్టంగూరు ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, మాజీ జెడ్పీటీసీ సుంకర బోయిన నర్సింహ, నాయకులు పన్నాల రాఘవ రెడ్డి, మంగినపల్లి రాజు, గాదగోని కొండయ్య, లింగాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు దృఢ సంకల్పం అవసరం

రామగిరి(నల్లగొండ): జీవిత లక్ష్యాన్ని చేరుకునేందుకు స్త్రీలకు దృఢ సంకల్పం ఎంతో అవసరమని సినీనటి, ఇండిఫేమ్ సీఈఓ దాస్యం గీతాభాస్కర్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీ పురుషుల మధ్య ఉండాల్సింది హక్కుల పోరాటం కాదని.. అవగాహనతో కూడిన ప్రోత్సాహమన్నారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ స్త్రీలు ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి ఉండాలన్నారు. కుటుంబ బాధ్యతలు, కెరీర్‌లో సమర్థవంతంగా ముందుకెళ్లడానికి మనోధైర్యం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటాపాటలు అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షత, డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ మల్లేశం, డాక్టర్ దీపిక, శివరాణి, శిరీష, సావిత్రి, సరిత, మహేశ్వరి, సంధ్య, శ్వేత, కవిత, రజని, ఆష్రఫ్, యాదగిరిరెడ్డి, సుధాకర్, వేణు పాల్గొన్నారు.

మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

నల్లగొండ టౌన్: మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం నల్లగొండలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఐద్వా ఆధ్వర్యంలో పాలపోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. కొండా అనురాధ, జిట్ట సరోజ, తుమ్మల పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి బూతం అరుణకుమారి, జిల్లా సహాయ కార్యదర్శి కారంపొడి ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో..

నల్లగొండరూరల్: మహాత్మాగాంధీ యూనివర్సిటీలో గురువారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి పాల్గొని మాట్లాడుతూ మహిళల విద్యాశాతం పెరుగుతుండడం అభినందనీయమన్నారు.ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు సుధాకర్, శ్రీను, వీరస్వామి, శ్రావ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో ..

కనగల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ సుమలత, జూనియర్ అసిస్టెంట్ గోవర్ధనబాయి, కంప్యూటర్ ఆపరేటర్ సైదమ్మ, అటెండర్ అంజమ్మలను గురువారం ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, ఎంపీడీఓ జయరాంలు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, టైపిస్ట్ కృష్ణయ్య, సైదులు, సందీప్‌లు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, తాళ్ళవెల్లెంల, వనిపాకల, వట్టిమర్తి, బొంగోనిచెర్వు గ్రామాలతోపాటు చిట్యాల మున్సిపాలిటీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. గుండ్రాంపల్లిలో ఎంపీటీసీ దుబ్బ పద్మను సన్మానించారు. వెలిమినేడు, చిట్యాల, వట్టిమర్తి, వనిపాకల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికలకు క్రీడాపోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా పలువురు అంగన్‌వాడీ టీచర్లను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, జ్యోతి, బుజ్జమ్మ, మేడి జానకమ్మ, అండాలు, పద్మ, సునిత, ధనలక్ష్మి, నాగమణి, లక్ష్మి, ఇందిరా, కళమ్మ, ధనమ్మ, అరుణ, యాదమ్మ, సుగుణమ్మ, సుమతల పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: మాట్లాడుతున్న మల్లు లక్ష్మి



చిట్యాల: గుండ్రాంపల్లిలో ఎంపీటీసీ దుబ్బ పద్మను సన్మానిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



కనగల్ : మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ వెంకటేశం గౌడ్



నల్లగొండరూరల్: మాట్లాడుతున్న ప్రేమ్‌సాగర్

శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



చెర్వుగట్టులోని శివాలయం



నకిరేకల్ శివాలయం

రామగిరి(నల్లగొండ): మహా శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని శివాలయాలతోపాటు వివిధ ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, దర్శనాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్‌లో ఉన్న ఛాయాసోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయంతోపాటు పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల స్పటిక మల్లికార్జున స్వామి, పాతబస్తీ బ్రహ్మంగారి గుట్టపైన కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాలను నిర్వాహకులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్యూలైన్లు, భక్తులకు ఎండ తగలకుండా షామియానాలు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

నార్కట్‌పల్లి : మహా శివరాత్రి వేడుకలకు మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయం, జువ్విగూడెం గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వరస్వామి ఆలయం, మండల కేంద్రంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం, ఏపీ లింగోటంలో శివాలయం, గోపలాయపల్లిలో శ్రీవారిజాల వేణుగోపాలయ స్వామి ఆలయంలో గల శివాలయంలో భక్తుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు మండలంలోని వివిధ గ్రామాల్లో శివాలయాలను ముస్తాబు చేశారు. మండలంలోని గుడివాడ గ్రామంలోని శ్రీపార్వతి రాజరాజేశ్వరి ఆలయం, ఇనుపాముల గ్రామంలో శ్రీపచ్చల పార్వతీసోమేశ్వర స్వామి ఆలయం, కేతపల్లిలోని శంభులింగేశ్వరస్వామి ఆలయాల్లో శుక్రవారం శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: మండలంలోని పలు గ్రామాల్లో శివరాత్రి సందర్భంగా శివాలయాలను ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబు చేశారు. మండల కేంద్రంతోపాటు రాంరెడ్డిపల్లి, మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తి, శివన్నగూడ శివాలయాల్లో శుక్రవారం పూజలు ఘనం చేయనున్నారు.

గట్టుప్పల్‌లో..

గట్టుప్పల్ (చండూరు): మహా శివరాత్రి సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గురువారం భగవత్ ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు మాదగాని సత్తయ్య, ఉపాధ్యక్షుడు చెరుపల్లి ఆంజనేయులు, కార్యదర్శి గంజి కృష్ణయ్య, సహాయ కార్యదర్శులు బొల్లెపల్లి వెంకటేశం, బావండ్ల శ్రీనివాసులు, కర్నాటి వెంకటేశం, మోద్గు సత్తిరెడ్డి, శ్రీను, మాడ కృష్ణమూర్తి, ప్రభాకర్ శర్మ, వెంకట్రామణ శర్మ, శివానందం, చెన్నకేశవ చారి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఆవరణ ప్రధాన రహదారిపై చలవ పందిళ్లు బారికేడ్లు ఏర్పాటు చేశారు. తొలిరోజు గురువారం మూలవిరాట్‌కు అభిషేకాలు, అలంకరణ, హారతి, సర్వదర్శనం, గణపతి పూజ, స్వస్తివాచనము, ఉత్సవమూర్తులకు అలంకరణ, షోడశోపచార పూజ, కంకణధారణ, మంత్రపుష్ప పూజలు నిర్వహించారు. శుక్రవారం మూలవిరాట్‌కు వివిధ రకాల పూజలు, అభిషేకాలు, శ్రీ పార్వతీ సహిత రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం, తలపాగా అలంకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శనివారం శ్రీ పార్వతీ సహిత రామలింగేశ్వర స్వామి వారి ఊరేగింపు మహోత్సవం జరగనున్నట్లు ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్ తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా అమలు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: అనుమతి లేని లేఔట్‌లో కొనుగోలు చేసిన ప్లాట్లకు ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా చేయాలని కోరుతూ నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని మాట మార్చి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, వంగాల సహదేవరెడ్డి, గణేశ్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, జమాల్ ఖాద్రి, కందుల లక్ష్మయ్య, అయితగాని యాదయ్య, దేప వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయిస్తున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి: ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా కేసీఆర్ సర్కారు చేపట్టిన నియామకాలను తామే భర్తీ చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని అన్నారు. సమావేశంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బడుగుల శ్రీనివాస్, బంటు మహేందర్, కొండ సైదులు, పోతుల రవి, నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నల్లగొండ టౌన్: ఎన్‌హెచ్‌ఎం స్కీం ఏఎన్‌ఎంలకు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

శ్రీలక్ష్మీరామకోటి గీతజ్ఞాన యజ్ఞం

నాంపల్లి : మండల కేంద్రంలోని శ్రీఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయంలో వద్ద ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ, మహాశివరాత్రి సందర్భంగా గురువారం శ్రీ దయానంద గీత సత్సంగ సమితి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీరామకోటి గీతజ్ఞాన యజ్ఞం నిర్వహించారు. అనంతరం కుంభం మదన్‌గోపాల్‌రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బీఆర్‌ఎస్‌కు సంజయ్‌దాస్‌గౌడ్ రాజీనామా

చిట్యాల: పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనురు సంజయ్‌దాస్‌గౌడ్ బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆయన టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శిగా, నకిరేకల్ నియోజకవర్గ తెలంగాణ జాగృతి కన్వీనర్‌గా పనిచేశారు.

ప్రజాభిప్రాయం మేరకే చౌరస్తా తొలగింపు

నకిరేకల్: అఖిల పక్ష నాయకులు, వ్యాపార వర్గాలు, అన్నివర్గాల ప్రజాభిప్రాయం మేరకే నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో రింగ్ చౌరస్తాను తొలగించారని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏసుపాదం, రాఘవరెడ్డి, కొండయ్య, వెంకన్న, రవి, నరేందర్, రమేష్, రాజు, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

మర్రిగూడ: మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన సీలింగ్ పట్టాలను అక్రమంగా తొలగించారని పేర్కొంటూ సీపీఐ నాయకులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కమిటీ సభ్యుడు బూడిద సురేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం సర్వే

కనగల్: మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు ఇంటి స్థలాల కోసం మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కాగా గురువారం తహసీల్దార్ పద్మ గ్రామంలో ప్రభుత్వ భూమిని పరిశీలించి సర్వే చేయించారు. అర్హులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ యాదగిరి, మాజీ సర్పంచ్‌లు బోగరి రాంబాబు, బిళ్లపాటి మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తంరెడ్డికి సన్మానం

నల్లగొండటౌన్: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన ట్రెజరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగుల పురుషోత్తంరెడ్డిని గురువారం ఉమ్మడి ట్రెజరీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రెజరర్ ప్రసన్నకుమార్, ఎండీ.జావిద్, జి. రాజేష్‌కుమార్, ప్రశాంత్, ఎల్.అశోక్‌రెడి పాల్గొన్నారు.

కార్మిక పాలసీని ప్రకటించాలి

నాంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, నాంపల్లి సురేష్, కవిత, లలిత, సునిత, మరియమ్మ, ఈరమ్మ, సులోచన, పార్వతమ్మ తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు: పలివెల, సింగారం గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఉపాధిహామీ పథకం నుంచి సీసీ రోడ్ల నిర్మాణానికి పలివెల గ్రామానికి రూ.10 లక్షలు, సింగారం గ్రామానికి రూ.10లక్షల చొప్పున మంజూరయ్యాయి.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నల్లగొండ: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్–2బి, జువాలజీ–2, హిస్టరీ–2 పరీక్షలు జరిగాయని డీఐఈఓ దస్రూ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పరీక్షలకు మొత్తం 12,283 మంది విద్యార్థులకు 11,932 మంది హాజరుకాగా 351 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: వేసవి కాలం ప్రారంభమైనందున నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్యపై ప్రణాళిక రూపొందించి ప్రజలకు తాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయ సమావేశం మందిరంలో గురువారం మున్సిపల్ వార్షిక ప్రత్యేక బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని బడ్జెట్ సమర్పణపై పలు సూచనలు చేశారు. నకిరేకల్ పట్టణంలో 6 మిషన్ భగరథ ట్యాంకులు నీరు లేక ఖాళీగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మిషన్ భగీరథ నీటి విషయంలో సంబంధిత అధికారులు, ప్రజారోగ్య శాఖ అధికారులు సమన్వయంలో పట్టణంలో వేసవి కాలంలో నీటి సమస్య నివారణపై పక్కా ప్రణాళిక రూపొందించి ఈ నెల 12 లోగా తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి ఏటా రూ.50 లక్షలు ఆదాయం సమకూరేలా రెండు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నకిరేకల్ మున్సిపాలిటీ 2024–25 సంవత్సరానికి సంబంధించిన రూ.32.93 కోట్ల బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, ఏతు గౌతంరాజు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

చిట్యాల: మున్సిపాలిటీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్ట్రోం వాటర్ డ్రెయినేజీ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అంతకుముందు వట్టిమర్తి గ్రామంలో రూ.10 లక్షలు, వనిపాకల గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కట్టంగూర్ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవిలో గ్రామాల్లో మంచినీటి సమస్య రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంపీఓ అథర్ ఫర్వేజ్‌లకు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశరావు, ఎంపీఓ సన్ని అబ్రహం, సూపరింటెండెంట్ చలపతి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



యువజన నాయకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

నల్లగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నల్లగొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాబా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు, నవీన్ గౌడ్, రాజు గౌడ్ పాల్గొన్నారు. అనంతరం గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేసిన యూత్ కాంగ్రెస్ కనగల్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, గౌని నరేష్ తదితరులను సన్మానించారు.

తాగునీటి ఎద్దడి నివారించాలి

కేతేపల్లి: గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించాలని జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) మురళి అన్నారు. కేతేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా శాలిగౌరారం, అడ్లూరు పంచాయతీలను డీపీఓ తనిఖీ చేశారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సాధించాం



నక్క స్వాతి



నక్క ప్రియాంక

మర్రిగూడ: ఆ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు. అయినా ఎక్కడా నిరాశ చెందకుండా వ్యవసాయం చేసుకుంటూ కూతుళ్లకు సైతం కుమారుడితో సమానంగా విద్యనందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇద్దరు కూతుళ్ల సివిల్ కానిస్టేబుళ్లుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఒకరు వరంగల్ పోలీస్ అకాడమిలో ట్రైనింగ్ పొందుతున్నారు. మరొకరు గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నారు. మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నక్క శ్రీను–అండాలు దంపతుల కుమార్తెలు నక్క స్వాతి, నక్క ప్రియాంక గత అక్టోబర్‌లో వెలువడిన పోలీసు కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను చేరేందుకు కృషి చేస్తున్నామని స్వాతి, ప్రియాంక తెలిపారు.

● స్వపరిపాలన దినోత్సవం



చిట్యాల: తాళ్ళవెల్లెంల పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



చిట్యాల: పెద్దకాపర్తిలో..



నార్కట్‌పల్లి : నెమ్మాని గ్రామంలోని స్ఫూర్తి విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



నకిరేకల్: పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో